క్లుప్తంగా

డిసెంబరు 10న కాపుల కార్తిక వనసమారాధన



కైకలూరు: నియోజకవర్గ కాపు సోదరుల కార్తిక వనసమారాధన డిసెంబరు 10న కైకలూరు టౌన్ హాలులో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) బుధవారం చెప్పారు. సన్నాహక సమావేశం నిమిత్తం బుధవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో కాపు సామాజికవర్గ పెద్దలు సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 15వ వార్షిక కాపు కార్తిక వనసమారాధనకు నియోజకవర్గంలో ప్రతి కుటుంబం హాజరుకావాలని కోరారు. కాపు సామాజికవర్గ ఎంపీపీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చెన్నంశెట్టి కోదండరామయ్య, కాళ్ళపాలెం బుజ్జి, చిట్టూరి రాము, జుంగా మోహన్, ఘంటసాల సురేష్, తెలగంశెట్టి శ్రీనివాసరావు, మంగినేని రామకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

వైద్యశాలకు ముగ్గురు పీజీ విద్యార్థుల కేటాయింపు

గుడివాడ టౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సేవలందించేందుకు ముగ్గురు పీజీ విద్యార్థులు కేటాయించినట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి తెలిపారు. బుధవారం ఆసుపత్రి కార్యాలయంలో విద్యార్థులు రాజేంద్రప్రసాద్, రాజేష్ గౌడ్, టి.నమ్రత హైందవి బాధ్యతలు స్వీకరించారు. ఇందిరాదేవి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వీరు సేవలందిస్తారన్నారు. పీజీ డిప్లొమో బోర్డు ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయని తెలిపారు.

అన్నసమారాధన

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగిసిన సందర్భంగా శాంతి నిమిత్తం, కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఈ అన్నసమారాధన జరిపామన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, సభ్యులు టీ సాంబశివరావు, జోగా సూర్యప్రకాశరావు, రాజనాల శ్రీనివాస్, జ్యోతుల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకుడు పాలేటి చంటి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ టౌన్: కృష్ణా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుడివాడ పట్టణంలో వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న వలంటీరు పోస్టులకు దరఖాస్తు చేసుకోవలసిందిగా మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబరు ఒకటో తేదీ సాయంత్రం 9 గంటల లోపు గ్రామ, వార్డు వలంటీర్ల వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తోట్లవల్లూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ కుసుమకుమారి తెలిపారు. దేవరపల్లి రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు భీమవరపు లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈఓ నగేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’కు సహకరించాలి

కలిదిండి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘ఆడుదాం ఆంధ్రా’ కార్యక్రమం నిర్వహణకు ఉపాధ్యాయులు అందించాలని ఎంపీడీవో తేజ అన్నారు. ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులకు సముదాయ శిక్షణ సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంఈఓ పి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనం జనవరి 15 నుంచి కలిదిండి వస్తుందని టీచర్స్ పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మండలంలో నాడు – నేడు పనులు డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేసుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాజారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమిని పరిశీలించిన ఎస్సీ కమిషన్ చైర్మన్

మండవల్లి: మండలంలోని ఉనికిలిలో 5 ఎకరాల 40 సెంట్లు భూమిపై ఉన్న వివాదం హైకోర్టులో ముగిసింది. ఆ భూమిని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఆర్డీఓ ఖాజావలి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్యాయం జరిగిన ఎస్సీలకు వెంటనే భూమిని అప్పగించాలని ఆర్డీఓ ఖాజావలి, తహసీల్దార్ కే రాజ్‌కుమార్‌లకు సూచించారు. పేదల భూములు అక్రమంగా ఆక్రమించుకుంటే సహించేది లేదని క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడ ఉన్న అసైన్‌మెంట్ భూమిని పేదలకు పంచాలన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కృష్ణకుమార్, ఎస్సై టి రామకృష్ణ, ఆర్ఐ హనుమాన్, వీఆర్ఓ వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

గుడివాడరూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మల్లాయపాలెం-2 సచివాలయం వద్ద ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’ అనే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మ ల్లాయపాలెం-2 సచివాలయం పరిధిలోని ఇప్పటి వరకు 2994 మంది రూ.9,65,53,402కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ(డీబీటీ) కింద లబ్ధిపొందారని, మరో 1300 మంది రూ.4,13,44,720 కోట్లు పరోక్ష ప్రయోజనాలు(నాన్ డీబీటీ) లబ్ధిపొందారని వెరసి మొత్తం రూ.13,78,98,122కోట్లు రాష్ట ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎం డి.సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు (రాము), పి.కృష్ణ, షేక్ ఉస్మాన్, కుంభం నాగమణి, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: పట్టణంలోని 2వ వార్డు సచివాలయంలో ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’, కార్యక్రమం బుధవారం జరిగింది. వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో వార్డులోని 2,732 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.7 కోట్ల 77 లక్షల 87 వేల 680, 629 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.2 కోట్ల 31 లక్ష 7 వేల 162, మొత్తం రూ.10 కోట్ల 8 లక్షల 94 వేల 842 ఖర్చు చేసినట్లు వక్తలు పేర్కొన్నారు. పత్రాలను అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైద్యవిభాగం జిల్లా కన్వీనర్ డాక్టర్ మలిరెడ్డి రవి, సచివాలయ కన్వీనర్ దుద్దు చిన్నా, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్నారెడ్డి, పర్వతనేని ఆనంద్, నాని పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పెదలింగాల గ్రామ సచివాలయంలో ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’ అనే కార్యక్రమం బుధవారం జరిగింది. ఎంపీపీ పెయ్యల ఆదాం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. పెద లింగాల సచివాలయ పరిధిలోని పెదలింగాల, చినలింగాల, చేదుర్తిపాడు గ్రామాలకు సంబంధించి 3,480 మంది లబ్ధిదారులకు రూ.15.46 కోట్లు ప్రత్యక్షంగా, అభివృద్ధి కార్యక్రమాలకు రూ 1.53 కోట్లు, మొత్తం రూ.17 కోట్ల పైబడి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో కేటాయించిందని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్‌కు, మనకు జగనన్న కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, గ్రామ సెక్రటరి ఈశ్వరికుమారి, పెదలింగాల, చినలింగాల, చేదుర్తిపాడు సర్పంచ్‌లు కలపాల సుధారాణి, దాసం రాంబాబు, బొల్లం వేణుగోపాలరావులు, సచివాలయ కన్వీనర్ కలపాల నాగేశ్వరరావు, కైలే జ్యోతి, కందుల నాగరాజు, గూడపాటి వెంకటేశ్వరరావు, పుట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మల్లాయపాలెం-2లో పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ, అధికారులు

సీఎం జగన్‌తోనే సంక్షేమపాలన

తోట్లవల్లూరు: సంక్షేమ పాలన కావాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వల్లూరుపాలెంలో పల్లెకుపోదాం, ‘ఏపీకి జగనన్న ఎందుకు కావాలి’ కార్యక్రమాలు బుధవారం జరిగాయి. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్ కొనకాల రాజ్యలక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేసి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, ఎంపీటీసీ కాసరనేని అనూరాధ, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షురాలు మురాల గంగమ్మ, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొండిపర్రు(పామర్రు): సంక్షేమ పథకాల సారధి పేదల అభివృద్ధే ధ్యేయంగా పని చేసే జగన్‌మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. కొండిపర్రు గ్రామంలో ‘వై ఏపీ నీడ్‌జగన్’ అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తలారి మహేష్, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు కాంతారెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని లంకపల్లి గ్రామంలో బుధవారం ‘ఏపీకి జగనే ఎందుకు కావాలి’, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.10.26 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.7.67 కోట్లు కలిపి మొత్తం రూ.17.93 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసినట్లు ప్రజలకు వివరించారు. సర్పంచ్ వేమూరి రత్నకుమారి, ఎంపీటీసీ సజ్జాద్ అలీ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, శ్రీరంగపురం సర్పంచ్ దిమ్మెట పద్మావతి, పార్టీ నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి జగనన్నే కావాలి

ముదినేపల్లి రూరల్: అన్నివర్గాల సంక్షేమానికి దీర్ఘకాలం ముఖ్యమంత్రిగా జగనన్నే కొనసాగాలని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మండలంలోని పెనుమల్లిలో ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’, కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు మాట్లాడారు. తొలుత గ్రామంలోని పార్టీ జెండా దిమ్మ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ వీరమల్లు కొండలరావు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, సంఘర్షణపురం, అల్లూరు సర్పంచ్‌లు సంకుల నాని, శీలం రామకృష్ణ, నాయకులు బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, బత్తిన సుధాకర్, అనగాని రామకృష్ణ, పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అందరికీ సంక్షేమం

మండవల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు చేబోయిన వీర్రాజు అన్నారు. మండవల్లి సచివాలయం పరిధిలో ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’.. కార్యక్రమం స్థానిక సచివాలయం వద్ద బుధవారం నిర్వహించారు. సమావేశానికి సర్పంచ్ మెండా ఝాన్సీ అధ్యక్షత వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, జెండా ఆవిష్కరించారు. ముంగర మల్లిఖార్జునరావు, ప్రత్తిపాడు సర్పంచ్ బి.యేసోబురాజు, కొల్లా కృష్ణ, బుంగా రాణి, శివరామకృష్ణ, సర్పంచ్‌లు సులోచనరాణి, థామస్, మరియన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు: ‘ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి’. కార్యక్రమం దొడ్డిపట్లలో సర్పంచ్ చెరుకువాడ బలరామరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ అడవి కృష్ణ మాట్లాడుతూ ఇప్పటి వరకు దొడ్డిపట్ల సచివాలయం పరిధిలో రూ.4కోట్ల 69 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగాయన్నారు. సర్పంచ్ బలరామరాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, రామవరం, సర్నాయిపాలెం, పెంచికలమర్రు సర్పంచులు గరికిముక్కు మరియమ్మ, రాధాకృష్ణ, జయమంగళ కాసులు, కర్ణం శ్రీనివాస్, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



లంకపల్లిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రత్నకుమారి, గణేష్



పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వల్లూరుపాలెంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి



పెదలింగాలలో ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు



కొండిపర్రులో అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్



పెనుమల్లిలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు



మండవల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గుమ్మడి తదితరులు



దొడ్డిపట్లలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కృష్ణ, సర్పంచులు

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి

డెప్యూటీ కలెక్టర్ రాములు నాయక్

పామర్రు: అంగన్‌వాడీ కేంద్రాల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని డెప్యూటీ కలెక్టర్ రాములు నాయిక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పామర్రు ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు ప్రాజెక్టు పరిధిలో 205 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 125 కేంద్రాలకు నాడు-నేడు పథకం అమలు అయిందని అన్నారు. కేంద్రాల మరమ్మతులకు నిధులు మంజూర య్యాయన్నారు. వీటిలో 107 సొంత భవనాల్లో నిర్వహిస్తుండగా 18 అద్దెలేని భవనాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ భవనాలకు మరమ్మతులతో పాటుగా మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.1.01కోట్ల నిధులను మంజూర య్యాయన్నారు. ఈ పనుల నిర్వహణ కోసం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. కమిటీలో కేంద్రంలోని చిన్నారుల తల్లులు ముగ్గురు, అంగన్‌వాడీ కార్యకర్త, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, స్థానిక పాఠశాల హెచ్‌ఎం, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కమిటీలో ఉంటారని తెలిపారు. ఈ కమిటీ జాయింట్ ఎకౌంట్‌ను ప్రారంభించాలని చెప్పారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోనే అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతు పనులు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరల్ ఆఫీసర్లు రాంబాబు, నగేష్, ఐసీడీఎస్ సీడీపీవో వీ భానుశ్రీ, సూపర్‌వైజర్లు విజయకుమారి, అనిత, శివనాగమణి, ఉష, సుజాత, ఝాన్సీ, టెక్నికల్ అసిస్టెంట్ పవన్, ఎంపీడీవో వై.రామకృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డెప్యూటీ కలెక్టర్ రాములు నాయిక్

అసైన్డ్ భూముల పట్టాలతో సర్వహక్కులు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కైకలూరు: అసైన్డ్ భూములకు సర్వహక్కులు కల్పించి, భూ యాజమాన్య హక్కు ద్వారా పేదలకు ఆర్థిక శక్తిని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కైకలూరు, మండవల్లి మండలాలకు చెందిన 17 మందికి 7.30 ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 సంవత్సరాల్లో ఎవరూ చేయని సాహసోపేత నిర్ణయంతో భూముల సర్వే, పట్టాల పంపిణీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. ఇది అరంభం మాత్రమే అని రానున్న రోజుల్లో మరింత మందికి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ 20 ఏళ్ల పైబడి (2003 కంటే ముందు) అసైన్డ్ భూములు, గ్రామ సర్వీస్ ఇనామ్ భూములను సెక్షన్ 22 ఏ నుంచి తొలగించి సర్వహక్కులతో క్రయ, విక్రయాలకు, రుణాలు పొందడానికి, తనఖా పెట్టుకోడానికి, బహుమతిగా ఇవ్వడానికి, వాళ్లకు ఆస్తిగా ఇస్తూ సీఎం వెసులుబాటు కల్పించారన్నారు. నియోజకవర్గంలో దాదాపు 8 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. కైకలూరు మండలానికి చెందిన 15 మందికి 7.08 ఎకరాలు, మండవల్లి మండలంలో ఇరువురికి 0.22 సెంట్లు కలిగిన శాశ్వత పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల సంఘ మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, నాయకులు అబ్దుల్ హమీద్, దండే రవిప్రకాష్, రామవరం, మూడుతాళ్ళపాడు, ఆచవరం సర్పంచులు గిరికిముక్కు మరియమ్మ, ముత్యాల రాజసులోచన, కట్టా నాగరాజుగౌడ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ కమిటీ సభ్యులు కూనవరపు సతీష్, డెప్యూటీ తహసీల్దారు ఇబ్రహీం, ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కైకలూరు అసైన్డ్ భూముల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

• సూర్యచంద్రుడు

కైకలూరులో బుధవారం రాత్రి 7.30 గంటలకు చంద్రుడు సూర్యుడిని తలపించాడు. ఒక పక్క పట్టణంలో విద్యుత్ కాంతులు వెదజల్లుతుంటే చంద్రుడు సూర్యోదయంలా మెరిశాడు. భూమికి దగ్గరగా చంద్రుడు వచ్చినప్పుడు ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఖగోళశాస్త్ర నిపుణులు చెప్పారు. సూర్యునిలా కనిపించిన చంద్రబింబాన్ని పలువురు ఆసక్తిగా తిలకించారు.

– కైకలూరు



రోగులకు అందుబాటులో ఉండాలి

గుడివాడ టౌన్: సహజ వ్యాధులకు సంబంధించిన మందులు అర్బన్ హెల్త్ సెంటర్లలో అన్నివేళలా అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక బాపూజీనగర్ అర్బన్‌హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్‌లో వసతులు, మందుల వివరాలు, రోగులకు అందుతున్న సేవల వివరాలను కమిషనర్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో వైద్యాధికారులు వసతులు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ జాన్ డేవిడ్ ట్విన్సన్, వైస్ చైర్మన్ రామ్మోహనరావు, కో చైర్మన్ సుదర్శన్‌బాబు, కో ఆర్డినేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ సెంటర్‌లో మందుల వివరాలు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆశాజనకంగా దిగుబడులు

ముదినేపల్లి రూరల్: మండలంలో ఖరీఫ్ వరిసాగు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నట్లు మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ జి వెంకటమణి అన్నారు. మండలంలోని సంఘర్షణపురంలో వరిపంట కోత ప్రయోగాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు పొలంలో నమూనాగా కోత కోసి దిగుబడులను పరిశీలించగా ఎకరాకు 40 బస్తాలుకు పైగా దిగుబడి వచ్చినట్లు చెప్పారు. రబీ మాగాణీలో మినుము సాగు చేసుకునేందుకు అవసరమైన రకాలను సూచించారు. మండలంలోని నేల స్వభావాన్ని బట్టి ఎల్బీజీ 752, ఎల్బీజీ 645, పీబీజీ 104, పీయూ 31 విత్తన రకాలు అనుకూలమన్నారు. వీటిని ఎకరానికి 16 నుంచి 18 కేజీల వరకు చల్లుకోవాలన్నారు. విత్తనాలు చల్లేముందు విధిగా శుద్ధి చేయాలని సూచించారు. వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్, స్థానిక వ్యవసాయ సహాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వరిపంట దిగుబడులను పరిశీలిస్తున్న ఏడీఏ వెంకటమణి

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

పామర్రు: మహిళల సాధికారతే లక్ష్యంగా పామర్రు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంస నీయమని స్థానిక వీరాంజనేయ స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.సత్యవతి అన్నారు. స్థానిక చల్లపల్లి రోడ్డులోనిపామర్రు లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవతి మాట్లాడుతూ మహిళలకు సేవాసంస్థలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనవదన్నారు. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించి కుటుంబాలకు ఆసరాగా మారాలన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ కూనపరెడ్డి చంద్రశేఖర్‌రావు, డైరెక్టరు పెరుమాళ్ల రాధాకృష్ణ, శిక్షణ ఉపాధ్యాయురాలు సుగ్గున జ్యోతి పాల్గొన్నారు.



శిక్షణ పూర్తిచేసుకున్నమహిళలతో ముఖ్యఅతిథి సత్యవతి లయన్స్ క్లబ్ సభ్యులు

రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం వైస్ చైర్మన్‌కు పితృవియోగం

కలిదిండి: రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం వైస్ చైర్మన్ పోసిన చెంచు రామారావు తండ్రి పోసిన బ్రహ్మయ్య శాస్త్రులు (90) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గురువారం ఉదయం 9 గంటలకు కలిదిండిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. పోసిన చెంచు రామారావును పలువురు నాయకులు పరామర్శించారు.

దేదీప్యమానంగా జ్యోతిర్లింగార్చన

కైకలూరు: కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకుని కైకలూరు శ్యామలాంబ దేవస్థాన శివాలయం వద్ద శ్రీమన్నారాయణ గోష్ఠి చేపట్టిన జ్యోతిర్లింగార్చన బుధవారం అందరిలో భక్తిభావం నింపింది. గోష్ఠి అధ్యక్షురాలు సీహెచ్.హేమలత బృందం నేతృత్వంలో జ్యోతులను వెలిగించారు. శివన్నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఆలయ ఈవో వీఎస్‌కే.శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రామలింగేశ్వర, శ్యామలాంబ దేవస్థానాల చైర్మన్లు బూరుబోయిన మోహనరావు, గుర్రం రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.



కైకలూరు శ్యామలాంబ దేవస్థానం వద్ద జ్యోతిర్లింగార్చన